ప్రజాశక్తి

బుధవారం 25 డిసెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ముంచిన వాన

- రైతులు ఉరుకులు,పరుగులు
- పంటలను కాపాడుకునేందుకు అగచాట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

బంగాళాఖాతంలోని ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రెండ్రోజులుగా ఒక మోస్తరుగా వర్షం కురుస్తోంది. సోమవారం మధ్యాహ్నం నుంచి మంగళవారం రాత్రి వరకు వర్షం కొనసాగింది. పల్నాడు జిల్లాలో వర్షం ప్రభావం ఎక్కువగా ఉంది. గుంటూరులో మంగళవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు వర్షం కురిసింది. వర్షంతో డెల్టాలో వరి కోతలకు ఆటంకం ఏర్పడింది. ఇప్పటికే కోసిన వరి తడిసింది. పల్నాడు ప్రాంతంలోని వినుకొండ, చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి తదితర ప్రాంతాల్లో వర్షంతో పంటలకు నష్టం వాటిల్లింది. భారీ వర్షంతో పొగాకు, పత్తి, వరి, మిర్చికి నష్టం కలిగింది. వర్షంతో పల్నాడు ప్రాంతంలోని వరి, మొక్కజొన్న, మిర్చి వంటి పంటలను సాగు చేస్తున్న రైతులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం లేని ప్రాంతంల్లో హడావుడిగా పొలాల్లోకి పరదాలు తీసుకెళ్లి కూలీల చేత వరిఓదెలను ఒక చోటికి చేర్చి వరి నూర్పిడులకు సిద్ధం చేసుకుంటున్నారు.

వర్షాలతో మొక్కజొన్నకు నీరు ఎక్కువై ఉరకెత్తుతుంది. మిర్చి పంటకు తెగుళ్ల ఆశిస్తున్నాయి. వర్షం మరికొన్ని రోజులు కొనసాగితే కోసి పనలపై ఉన్న వరి పనలు తడిసి మొలకొచ్చి ధాన్యం నాణ్యత తగ్గి అపారనష్టం

2లో

నరసరావుపేట మండలంలో యంత్రాల ద్వారా హడావుడిగా వరికోతలు

కారు మబ్బులు.. పంటకోసం రైతు పరుగులు..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వాతావరణంలో మార్పులు పండగ రోజుల్లోనూ రైతులను ప్రశాతంగా ఉండడనీయడం లేదు. ఆకాశాలు మేఘావృతం కావడం, వర్షాల హెచ్చరికల నేపథ్యంలో రైతులకు కంటిమీద కునుకు కరువైంది. చేతికందివచ్చిన పంటలను కాపాడుకునేందుకు పొలాల వైపు పరుగులు తీస్తున్నారు. నరసరావుపేట మండలంలో రైతులు వరి, మొక్కజొన్న, మిర్చి వంటి పంటలను సాగుచేస్తున్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వరి పంట కోతకు వచ్చింది. ఇప్పటికే కొంత పంట కోసి ఓదెల మీద ఉండగా మరికొంత పొలం కోయడానికి సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో వాతావరణంలో మార్పులు రైతులను భయపెడుతున్నాయి. చిరుజల్లులు పడుతుండడంతో కొన్నిచోట్ల పైరు నేలవాలింది. మరోవైపు పొలాల్లో ఓదెల మీద ఉన్న పంటను కాపాడుకోవడానికి రైతులు నానా యాతనలు పడుతున్నారు. పరదాలు తీసుకెళ్లి కూలీలతో ఓదెలను ఒక చోటికి చేర్చి నూర్పిళ్లకు సిద్ధం చేసుకుంటున్నారు. మొక్కజొన్నకు నీరు ఎక్కువై ఉరకెత్తే ప్రమాదమూ ఉండగా మిర్చికి తెగుళ్ల ఆశించి పంట దెబ్బ తింటుందని రైతులు కంగారు పడుతున్నారు. ఇప్పుడు వానొస్తే తీవ్రంగా నష్టపోతామని రైతులు చెబుతున్నారు.

తడిసిన ధాన్యాన్నీ కొనాలి

- మార్కెట్ యార్డుల్లో డ్రయ్యర్లు లేకపోవడం దారుణం
- వరికపూడిసెల నిర్మాణంపై ఇచ్చిన హామీలేమయ్యాయి?
- అటవీ శాఖకు రూ.14 కోట్లు ఇవ్వలేరా? : రైతు సంఘం

ప్రజాశక్తి - వినుకొండ

విలేకర్లతో మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు తదితరులు

వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏపీ రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పుతుంబక వెంకటపతి భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మాసాల్లో అల్పపీడనాలతో కురిసిన అకాల వర్షాలకు రైతులు పంటలు నష్టపోయారని తెలిపారు. ఇటీవల వర్షానికి వరి పంట పూర్తిగా తడిసి నీటి పాలైదని, కోత దశలో ఉన్న వరి, ఓదెల మీద వేసిన పంట పూర్తిగా తడిసిపోయిందన్నారు. మిరప పంట పూత దశలో ఉండి వర్షానికి పూత రాలి రైతులు నష్టపోయారని తెలిపారు. మొక్కజొన్న, పొగాకు పంటలు కూడా వర్షాలకు దెబ్బతిన్నాయని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. తడిచిన ధాన్యాన్ని కళ్లాల్లో ఆరబెట్టుకునేందుకు కనీసం టార్పాలిన్ పట్టాలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వీటిని కూడా ప్రభుత్వం సరఫరా చేయడం లేదని, వ్యవసాయం పంట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

2లో

పట్టుబడిన నిందితులు, స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

అక్రమ మద్యం కేసులో పోలీసులే నిందితులు

గోవా నుంచి సరుకు తెచ్చి పోలీసు క్వార్టర్స్‌లో నిల్వ - నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గోవా నుంచి అక్రమ మద్యం తీసుకువచ్చి వ్యాపారం చేస్తున్న నలుగురు నిందితుల్లో ముగ్గురు పోలీసులు పట్టుపడటం మంగళవారం జిల్లాలో కలకలం రేపింది. వీరి వద్ద నుంచి 133 గోవా మద్యం సీసాలు పట్టుకున్నారు. ఇటీవల ఇదే రీతిలో గోవా నుంచి అక్రమ మద్యం కేసులో అరెస్టు అయిన సత్తెనపల్లి కానిస్టేబుల్‌తో కలిసి వీరు కూడా వ్యాపారం చేస్తున్నారని అధికారుల విచారణలో బయటపడింది. ఎక్సైజ్ జిల్లా అధికారి వి.అరుణకుమారి తెలిపిన వివరాలు ప్రకారం... గుంటూరులో నివాసం ఉంటూ పల్నాడు జిల్లాలో పనిచేస్తున్న గంధ శివకృష్ణ, విష్ణుమొలకల వాసుదేవరావు, జరుగుమల్లి అర్ధనందరావులు ఎఆర్ కానిస్టేబుల్స్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శివకృష్ణ నరసరావుపేట ఎస్పి ఆఫీసులో పనిచేస్తున్నారు. ఇటీవల గుంటూరు రూరల్ ప్రాంతంలో పట్టుబడిన కేసులో షేక్ బాజీబాబు అలియాస్ బాబి ద్వారా

డాక్టర్ మంత్రునాయక్‌పై క్రమశిక్షణా చర్యలు

పల్నాడు జిల్లా ప్రభుత్వ హాస్పటల్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా డాక్టర్ బి.రంగారావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డాక్టర్ మంత్రు నాయక్‌ను పల్నాడు జిల్లా ప్రభుత్వ హాస్పటల్ సూపరింటెడెంట్ బాధ్యతల నుండి తొలగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తుర్వులిచ్చారు. నరసరావుపేట గవర్నమెంట్ హాస్పిటల్‌లో గత ప్రభుత్వ హయాంలో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణ రావడంతో కమిషనర్ ఇటీవల విచారణ జరిపారు. ఈ నేపథ్యంలోనే డాక్టర్ మంత్రు నాయక్‌ను ఉన్నతాధికారుల విధుల నుండి తప్పించారు. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా పల్నాడు జిల్లా డిసిహెచ్ఎస్ బి.రంగారావుకు అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

డాక్టర్ బి.రంగారావు

బుధవారం క్రిస్మస్ సందర్భంగా వేడుకలకు చర్చీలను ముస్తాబు చేశారు. ఇందులో భాగంగా పలు చర్చీలకు ప్రత్యేకంగా లైటింగ్ వేశారు. గుంటూరు నగరం లాడ్జి సెంటర్‌లోని నార్త్‌ప్యారిష్ చర్చి, మండల కేంద్రమైన ఫిరంగిపురంలోని బాలయేసు కాథెడ్రల్ దేవాలయాలూ వేడుకలకు సిద్ధమయ్యాయి.

వెలుగు కార్యాలయంలో విచారణ చేస్తున్న అధికారులు

డ్వాక్రా మహిళల ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని గొట్టిపాడు గ్రామంలో రాధాకృష్ణ డ్వాక్రా సంఘానికి సంబంధించి యానిమేటర్ తొలగింపు, కొత్తవారి నియామకంపై ఫిర్యాదు నేపథ్యంలో అధికారులు మగళవారం విచారణ చేపట్టారు. గ్రూపు తీర్మానం లేకుండా, సభ్యులకు తెలియకుండా యానిమేటర్‌ను తొలగించారని, మరోకర్ని ఆ స్థానంలో నియమించారని సభ్యులు గతంలో ఆందోళనలు చేశారు. శ్రీ ఆంజనేయ గ్రామ సంఘం యనిమెటర్ అవినీతికి పాల్పడ్డారని, ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై ఈనెల 2న తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనతోపాటు గ్రీవెన్స్‌లోనూ ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టగా డిపిఎం ఐ.బి కామేశ్వరి, పొన్నూరు ఎపిఎం జోయబాబు వెలుగు కార్యాలయానికి మంగళవారం వచ్చారు. ఎంపిఎం లాజర్‌ను పలు అంశాలపై విచారణ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.

జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారని స్కూల్ ప్రిన్సిపాల్ బర్నబాస్ మంగళవారం తెలిపారు. తమ స్కూల్‌కు చెందిన మోక్ష రామ్ చరణ్ (7వ తరగతి), మోక్షిత్ (6వ తరగతి), కార్తికేయ (6వ తరగతి), వహీద్ (6వ తరగతి) ఎంపికైన వారిలో ఉన్నారని పేర్కొనాన్రు. తమ విద్యార్థులు కఠినమైన శిక్షణ, పట్టుదల, శ్రమ ద్వారా ఈ అద్భుతమైన విజయాన్ని సాధించారని తెలిపారు. ఈ విజయాలు మిగిలిన విద్యార్థులకు కూడా ప్రేరణనిచ్చి, క్రీడా రంగంలో మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రోత్సహిస్తాయని తెలిపారు. వీరు జనవరి 11, 12 తేదీల్లో మహారాష్ట్రలోని షిర్డీలోని అహల్యాబి నగర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఎంపికైన వారిని బహుభాషా విజ్ఞాని పూలబాల ద్వారా సత్కరించారు. కార్యక్రమంలో క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ పుట్ట హేమంత్ స్కేటింగ్ సర్ ఫిరోజ్, పిఇటి కిషోర్ పాల్గొన్నారు.

రేపు సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : సిపిఐ ఏర్పడి 100 ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నరసరావుపేట పట్టణంలో గురువారం జరిగే ర్యాలీలో సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు కోరారు. వాడవాడలు ఎగరేయాలని కోరారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

ముంచిన వాన

నరసరావుపేట ప్రాంతంలో ఓదెల మీద ఉన్న వరిపంట

(మొదటి పేజీ తరువాయి)

వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు యంత్రాలతో నూర్పిడి చేయిస్తే తేమ శాతం 23 వరకు ఉంటోంది. దీంతో వెంటనే ధాన్యం అమ్ముకోలేక ఆరబెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాలుగు రోజులు ఆరబెడితే గానీ మిల్లర్లు కొనని పరిస్థితి నెలకొంది. గరిష్టంగా 17 శాతం మించి తేమ ఉంటే మిల్లర్లు కొనుగోలు చేయడం లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో యంత్రాలతో కోయిస్తే ఒక ఇబ్బంది, కూలీలతో కోసి కుప్పలు వేస్తే మరో ఇబ్బంది వస్తుందని రైతులు వాపోతున్నారు. వర్షం కురుస్తుండటంతో ఇప్పటికే కోసిన వరిపనలకు నష్టం వాటిల్లకుండా రైతులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. కొంతమంది కుప్పలు వేస్తున్నారు. వినుకొండ ప్రాంతంలో వరి పైరుకు తీవ్ర నష్టం జరిగింది. ఖరీఫ్‌లో బీమా నమోదు కాకపోవడం వల్ల రైతులకు పరిహారం వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలిసింది. పలు రకాల పంటలు చేతికి వస్తుండగా వర్షంతో నష్టం జరుగుతోంది. పత్తి గత 15 రోజుల నుంచి తీయడానికి అనువైన పరిస్థితులు లేవు. ఎండ లేకపోవడం వల్ల నిరంతరాయంగా ముసురు వాతావరణం కొనసాగుతోంది. పత్తిపై ఉన్న పూత, పిందే కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి నేలరాలింది.

తుపాను ప్రభావంతో జిల్లాలో చలిగాలులు మరింత పెరిగాయి. వర్షం, ఈదురుగాలతో డెల్టా ప్రాంతంలో చలిగాలులు తీవ్రమయ్యాయి. వృద్ధులు, పిల్లలు, నుమోనియా వ్యాధిగ్రస్తులు ఇబ్బంది పడుతున్నారు. శీతాకాలంతో పాటు బంగాళాఖాతంలో వరసుగా ఏర్పడుతున్న చలి వల్ల చిన్నారులు, వృద్ధులు ఉదయాన్నే బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు మఫలర్లు, స్వెట్టర్లు ధరించినా చలికి తట్టుకోలేకపోతున్నారు. వల్ల నుమోనియా రోగులకు, పిల్లలకు ఆస్మా సమస్యవస్తోందని చెబుతున్నారు. చలి తీవ్రత, పొగ మంచుతో పాటు జిల్లాలో మధ్యాహ్నం వరకు చాలా ప్రాంతాల్లో ఎండ రాకుండా మూగ ఎండ కాస్తోంది. రెండ్రోజులుగా పగటి ఉష్ణోగ్రత 25 డిగ్రీలుగా నమోదవుతుండగా రాత్రి వేళ రాత్రి వేళ 20 నుంచి 22 డిగ్రీల వరకు నమోదవుతోంది.

నరసరావుపేట ప్రాంతంలో కోతకొచ్చిన వరిపొలం

తడిసిన ధాన్యాన్నీ కొనాలి

(మొదటి పేజీ తరువాయి)

తడిసిన ధాన్యాన్ని మార్కెట్ యార్డుల్లో ఆరబెట్టుకునేందుకు వెళితే అక్కడ డ్రెయ్యర్లు లేకపోవడం శోచనీయమన్నారు. ఈపూరు మార్కెట్ యార్డులో డ్రయ్యర్ మరమ్మతులకు నోచక నిరుపయోగంగా మారిందని, వినుకొండ మార్కెట్ యార్డులో డ్రయర్ లేదని తెలిపారు. తడిచి రంగు మారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం క్వింటాళ్‌కు రూ.800 బోనస్ ప్రకటించిందని, రూ.2800కు కొనుగోలు చేస్తోందని, అదే తరహాలో ఇక్కడా కొనుగోలు చేయాలని కోరారు. 17 శాతం తేమ నిబంధనను సవరించాలన్నారు. వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణం పనులను వెంటనే రపారంభించాలన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మించకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ఎన్నికల ముందు నాయకులు మాట్లాడారని గుర్తు చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు లభించినా అటవీ శాఖకు రూ.14 కోట్లు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని అనుమతులు తెచ్చానని ఆర్భాటపు ప్రచారం చేసుకునే నాయకుడు సైతం ఈ అంశంలో ఏమీ చేయలేకపోతున్నారా? అని నిలదీశారు. సమావేశంలో రైతుసంఘం నాయకులు రాజా, కంతేటి శివరామకృష్ణ, మునివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలపై 27న వైసిపి పోరుబాట

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : కరెంట్ చార్జీల బాదుడుపై వైసిపి తలపెట్టిన పోరుబాటను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తిన శివకుమార్ పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకులతో కలసి విలేకర్లతో మాట్లాడారు. డిసెంబర్ 27న జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యుత్ చార్జీలపై సబ్ స్టేషన్‌ల వద్ద నిరసన తెలియజేసి అధికారులకు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి ఆరు నెలల్లోనే రెండుసార్లు ప్రజలపై విద్యుత్ భారం మోపడం సరికాదన్నారు. వైసిపి హయాంలో విద్యుత్ చార్జీలు యూనిట్ కు రూ.2.90 పైసలు ఉంటే కూటమి ప్రభుత్వం రూ.4.80 పైసలు పెంచడంపై మండిపడ్డారు. విద్యుత్ చార్జీలు రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు వివిధ పన్నులును పెంచడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన అన్ని సంక్షేమ పథకాలు ప్రజలు అందుకున్నారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 200 యూనిట్లు వరకు ఎస్సి, ఎస్టి లకు విద్యుత్ బిల్లులో వెసులుబాటు కల్పిస్తే కూటమి సర్కారు ఆ పేదల నుంచి ముక్కిపిండి బిల్లులు వసూలు చేస్తుందన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఈ నెల 27వ తేదీన జరిగే కరెంట్ చార్జీలు బాదుడుపై వైస్సార్సీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరించారు. నియోజకవర్గ ఇన్చార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావు, అమరా నాగయ్య, తాడిపోయిన శివ గోపయ్య పాల్గొన్నారు.

GENERAL NOTICE
IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE TENALI
I.P. No. 42 / 2024

Between
Balabadra Venkateswarlu S/o Late Deva Narayana Murthy, Tenali ... Petitioner / Debtor

And

1. Ramakoti Chinni S/o Nagaiah, Perala
2. Grandhi Sarvesh Kumar Teja S/o Satya Narayana, Ongolu
3. Anna Srinivasa Rao S/o Not Known, Guntur.
4. Kota Venkata Naga Madan Kumar S/o Venkateswara rao, Vijayawada.
5. Burla Venkata Subba Rao S/o Kotaiah, Pittuvaripalem.
6. Bathula Sambasiva Rao S/o Narayana,Chirala.
7. Atina Anjaneyulu S/o Venkateswarlu, Papaya palem.
8. Tavva Suresh Babu S/o T. Kanna Koteswara Rao,Chirala.
9. Nakkala Naga ajaneyulu, S/o Achiyya, Gavinivaripalem.
10. Degala Suribabu S/o Nageswara Rao,Peddapalem.
11. Chintalapudi Siva Subramanyam, Not known, Chirala.
12. G.Venkata Narayana Rao, S/o G. Rama Swami Gupta, Perala.
13. Pittu Venkatrao s/o kotiswara rao,Pittuvaripalem.
14. Tatikonda Yeeswara Venugopala Swamy S/o Venkateswarlu, chirala.
15. Yallanki Omkaram S/o Not known, chirala.
16. Ch.Srinivas Rao S/o Ch. Subba rao, Chirala.
17. Chebrolu Adiseshu S/o Adaiah, Chirala.
18. Gurram Venkata Subba Rao S/o G.Venkateswara Rao, Vijayawada.
19. Pulibandla Srinivsa Rao, Peda Sambaiah Chilakaluripet.
20. Somisetty Satish Kumar S/o Yedukondalu, Guntur.
21. Vijayambica Enterprises Vijayawada C/o Gollapudi, Vijayawada.
22. Poojitha Traders, C/oBhavanipuram,Vijayawada.
23. Maheswari Dall Mill C/o Bhavanipuram, Vijayawada.
24. S.L.S.Traders. C/o Museum road, Vijayawada.
25. Kasula Anjana Kumari W/o Not Known, Vijayawada.
26. D.Konda Reddy S/O D. Venkata Reddy, Vijayawada.
27. Lingamallu Koteswara Rao S/o Venkateswarlu,Perala.
28. G.Venkata Rama Rao S/o G. Mohan Rao Vijayawada.
29. Muvvala Vijay S/o Srinivasa Rao, Vijayawada.
30. Bachanaboyina SubbaRao S/o Peda PothuRaju, Perala.
31. Namburu Venkata Ravi Kumar N.Vara Prasad Rao, Tenali.
32. Chintalapudi Adi Seshu S/o Naga Venkata SubbaRao, Perala.
33. Undavalli Srinivasa Rao S/o Jaganadam Rao, Perala.
34. G.Sambaiah S/ G. Chinna Rayalu, Gavinivari palem.
35. Madupalli NVGK Prasad S/o Lakshmi Narayana Murthi, Agiripalli
36. Chitturi Venkata Subba Rao S/o Bala Koteswara Rao, Vijayawada.
37. Anna Subba Rao S/o G.Subbarao, Vijayawada.
38. Ravuri Deepak, S/o Not known, Vijayawada.
39. Bachu Rama Brahmmamu S/o Not known, Vijayawada.
40. Chandaluri Bhapanaiah & Co C/o Golapudi Vijayawada.
41. Lakshmi Traders C/o Gopalareddy Street, Tenali.
42. Pendyala Subbarao S/o Not known, Tenali.
43. Jakka Krishna S/o Nageswara Rao, Tenali.
44. Karnamarlapudi Mukesh S/o Pedaramudu, Tenali.
45. D.V.L. Ganapathi Rao, S/o Not Known, Tenali.
46. Tunuguntla Jagadeesh S/o Nagendram, Tenali.
47. Bobba Raveendra S/o Not Known, Tenali
48. Desu Keerthi Chandra S/o Samba siva rao, Epuru.
49. Chebrolu Venkata Rama Krishna S/o Venkateswarlu, Tenali.
50. Cholamandalam Fin Corp C/o Santhi Plaza, Vijayawada.
51. Landing Kart Finance C/o Vaishnavi tech Park, Bengaluru.
52. Poonawala Finance C/o Benz Ceircle, Vijayawada.
53. Ashu Finance Ltd C/o Aavishkar Group, Vijayawada.
54. Bajaj Finserv Service Clo Brodipet, Guntur.

... Respondents / Creditors

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్ డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది. 6-1-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా :: 6-1-2025

శ్రీనివాస్ వి.
పిటీషనర్ తరపు అడ్వకేట్, తెనాలి
సెల్ నెం. 9704662630

సామాజిక న్యాయ పోరాట యోధుడు పెరియార్

మాజి మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తమిళనాడుకు చెందిన పెరియార్ రామస్వామి సామాజిక న్యాయ పోరాట యోధుడని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ఆధ్వర్యంలో నాస్తిక చక్రవర్తి సమాజిక న్యాయ పోరాట యోధుడు పెరియార్ 51వ వర్ధంతి సభ స్థానిక అరండల్ పేట గ్రంధాలయంలో మంగళవారం జరిగింది. ఈసభలో మాణిక్యవర ప్రసాద్ మాట్లాడుతూ పెరియార్రామస్వామి నారాయణ గురు చేసిన సంస్కరణ ఉద్యమం ద్వారా బహుజన సమాజన్ని పురోగమింప చేశారని తెలిపారు. ద్రావిడ ఖజగం ఉద్యమం ప్రారంభం ద్వారా ఆధునిక తమిళ రాజకీయాలకు స్ఫూర్తి గా నిలిచారన్నారు. కులం, అస్పృశ్యతలపై ఆయన అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. బహుజన పొలిటికల్ సెంటర్ కోర్డినేటర్ సాదు మాల్యాద్రి, భీమ్ భరత్ అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వేల్పూరి నరసంహారావు భీమ్ సేనా సేవా దళ్ అధ్యక్షులు నల్లపు నీలంబరం ప్రజాపక్షం సామాజిక న్యాయ పోరాట సంస్థ కార్యదర్శి ఎం ఏ ఎస్ రెహమాన్ నాయీబ్రాహ్మణ సౌందర్య శాలల సంక్షేమ సంఘం నగర ఉపాధ్యక్షులు పెదప్రోలు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెరియార్ రామస్వామి చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

కాల్వలో దూకి జంట ఆత్మహత్యా యత్నం

పురుషుడు మృతి - మహిళ పరిస్థితి విషమం - గుంటూరు వైద్యశాలకు తరలించిన బంధువులు

ప్రజాశక్తి -వినుకొండ

(నాగరాజు ఫైల్ ఫోటో)

వివాహేతర సంబంధం నేపథ్యంలో ప్రియుడు ప్రియురాలు కలిసి కాలువలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ప్రియుడు మృతి చెందాడు.ప్రియరాలు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు వైద్య శాలకు తరలించారు. మంగళవారం వెల్లటూరులోని ఎన్ఎస్పి మెయిన్ కాల్వ వద్ద చోటుచేసుకున్న సంఘటన వివరాలను పోలీసులు తెలిపారు. బొల్లపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన గోవింద నాగరాజు (38), వినుకొండ పట్టణం సిద్ధార్థ నగర్ కు చెందిన భార్గవి(29) ఇద్దరు కలిసి ఆత్మహత్య చేసుకునేందుకు వెల్లటూరులోని ఎన్ఎస్పి మెయిన్ కాలువలో దూకారు. గమనించిన చుట్టుపక్కల ఈతగాళ్లు ఇద్దరినీ ఒడ్డుకు చేర్చారు. అప్పటికే నాగరాజు మృతి చెందాడు. ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన సువర్ణతో గత 10 ఏళ్ల క్రితం నాగరాజు కు వివాహం జరిగింది. వెల్లటూరులో నివాసం ఉంటూ వినుకొండలో కార్ డ్రైవర్గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వినుకొండకు చెందిన గురుబ్రహ్మం, భార్గవికి గత పదేళ్ల క్రితం వివాహ కాగా వీరికి ఒక ఆడపిల్ల ఉంది. వీరు పట్టణంలోని సిద్ధార్థ నగర్లో నివాసం ఉంటున్నారు. అయితే గోవింద నాగరాజు, భార్గవికి గత కొంత కాలం క్రితం వినుకొండలో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో ఇద్దరు ఈనెల 19వ తేదీన వెళ్లిపోయారు. భార్గవి భర్త గురుబ్రహ్మం వినుకొండ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు పెట్టారు. ఐదు రోజుల అనంతరం తిరిగి వచ్చిన ఇద్దరు చనిపోయేందుకు నిశ్చయించుకుని వెల్లటూరు కాలు వద్దకు వెళ్లి చున్ని కట్టుకొని కాలువలో దూకారు. చుట్టుపక్కల వారు గ్రహించి ఈతగాళ్లు కాలువలో దూకి ఇద్దరిని ఒడ్డుకు చేర్చగా అప్పటికే నాగరాజు మృతి చెందాడు. భార్గవిని వినుకొండలను ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో ఆమెను మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు ఆసుపత్రికి తరలించారు. బండ్లమోటు ఎస్సై బాలకృష్ణ సంఘటన ప్రాంతానికి చేరుకొని వివరాలు తెలుసుకుని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వృద్ధురాలి మెడలో నానుతాడు చోరీ

ప్రజాశక్తి-ఈపూరు

వృద్ధురాలు మెడలో బంగారు నానుతాడు చోరీ జరిగిన సంఘటన మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో మంగళవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుంటకల పేరమ్మ ఇంటిలో ఉన్న సమయంలో మధ్యాహ్నం ఓ వ్యక్తి ఇంటిలోకి వచ్చి గొంతు నులిమి అపస్మారక స్థితిలోకి వెళ్లాక మెడలోని మూడు సవర్ల నాను తాడును చోరీ చేసి అక్కడినుండి వెళ్ళిపోయాడు. కొద్దిసేపటికి తేరుకున్న పేరమ్మ పక్కనే ఉన్న కుటుంబ సభ్యులకు విషయం తెలపడంతో చోరీ ఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: పిడుగురాళ్ళ

ఇ.పి.నెం.29/2024 ఇన్ ఓ.ఎస్.నెం.182/2022

బిట్వీన్:
చింతా దాసయ్య ...డి.హెచ్.ఆర్
వర్సెస్
కొనకండ్ల మల్లేశ్వరరావు, దత్తత తండ్రి బంగారు కొండ @ వెంకటేశ్వర్లు, 53 సం॥లు, హిందూ, వ్యాపారం, డోర్ నెం.15-71, పిడుగురాళ్ళ టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా. ...జె.డి.ఆర్

పై నెంబరు ఇ.పి ను డి.హెచ్.ఆర్ డిక్రీ బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టులో ఇ.పి దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి లో జె.డి.ఆర్‌కి ఎన్నిసార్లు కోర్టు నోటీసులు పంపించిననూ తీసుకోకుండా ఊరిలో లేదని వెనుకకు పంపించియున్నారు. పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్‌కి సమన్లు నిమిత్తం ది.03-01-2025వ తేదీన వాయిదా అయివున్నది. కావున సదరు తేదీన జె.డి.ఆర్ పై వారి కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ హాజరు లో వుండి తన ఆక్షేపణలను తెలుపుకొనవచ్చును. లేనియెడల జె.డి.ఆర్ పరోక్షమునందు ఇ.పి. నిర్ణయించబడునని తెలియజేయడమైనది.

(బై ఆర్డర్ ఆఫ్ కోర్టు)

వాయిదా తేది:03-01-2025

ఆతుకూరి సీతారామయ్య, B.SC., L.L.B
న్యాయవాది,
పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా,
సెల్ నెం.9912125150

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE :: BAPATLA
I.P. No. 22/2024

Between
Nalluri Siva Nageswari ..... Petitioner
Vs
1) Siddhabathuni Venkateswarlu
2) Siddhabathuni Naga Lakshmi
3) Shaik Parveen
4) Shaik Shartaj
5) Shaik Baji
6) Shaik Magbul Bi
7) Shaik Reshma
8) Shaik Istihar
9) The Official Receiver, Guntur.
...... Respondents

To Respondents i.e

1) 1 respondent is Siddhabathuni Venkateswarlu S/o Pattabhi Ramaiah, Hindu, Aged about 50 years, R/o Kakumanu Village & Mandal, Guntur District.

2) 2nd respondent is Siddhabathuni Nagalakshmi W/o Venkateswarlu, Hindu, Aged about 48 years, R/o Kakumanu Village & Mandal, Guntur District.

3) 3rd respondent is Shaik Parveena W/o Baji, D/o Magbul, Muslim, Aged about 40 years, R/o Near Chaitanya Godavari Bank, Kakumanu Village & Mandal, Guntur District.

4) 4th respondent is Shaik Shartaj W/o Mastan Vali, C/o Shaik Magbul, Muslim, Aged about 35 years, R/o Near Chaitanya Godavari Bank, Kakumanu Village & ...

5) 5th respondent is Shaik Baji S/o Mahaboob Basha, Muslim, Aged about 37 years, R/o Near Chaitanya Godavari Bank, Kakumanu Village & Mandal, Guntur District.

6) 6th respondent is Shaik Magbul Bi W/o Magbul, Muslim, Aged about 55 years, R/o Near Chaitanya Godavari Bank, Kakumanu Village & Mandal, Guntur District.

7) 7th respondent is Shaik Reshma D/o Baji, Muslim, Aged about 21 years, R/o Near Chaitanya Godavari Barik, Kakumanu Village & Mandal, Guntur District.

8) 8th respondent is Shaik Istihar C/o Magbul, Muslim, Aged about 38 years, R/o Near Chaitanya Godavari Bank, Kakumanu Village & Mandal, Guntur District.

9) The Official Receiver, Guntur District Court Campus, Guntur.

The above numbered L.P. was filed by the petitioner to declare her as Insolvent before the above Hon'ble Court. The Hon'ble Court ordered to publish the General Notice in News Paper ie. Praja Sakthi that if any person have any objection with regard to the above I.P. they may attened before the Hon'ble Court in person or through an Advocate on **07-01-2025** at 10.30 otherwise the petition will be decide against you indirectly.

Adjournment Date: **07-01-2025**

With the orders of the Hon'ble Court.

N. KRISHNA, B.Com, B.L
Y. RAMA KOTESWARA SARMA
Advocates for petitioner
Ponnur/Bapatla
Cell: 9347327392

మహారాజ శ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఈ .పి. నెం. 76/2023 ఇన్ O.S NO. 445/2020

బిట్వీన్
కిక్కురి అప్పిరెడ్డి ...డి.హె.చ్.ఆర్
VS
కొల్లి @ జంగా పద్మావతి .....జె.డి.ఆర్
To,
కొల్లి @ జంగా పద్మావతి
W/o జంగా ప్రభాకర రెడ్డి, ఆయుర్వేదిక్ ఆసుపత్రి దగ్గర, విలా నెంబర్. 6, రోడ్ నెంబర్ 1, అలకాపూర్ టౌన్షిప్, నెక్కంపూర్, మానికొండ మునిసిపాలిటీ, హైదరాబాద్.

పై నెంబరు గల ఈ .పి. లో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 27-12-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులమేరకు

వాయిదా తేదీ.27-12-2024

శ్రీ చిట్టా విజయభాస్కరరెడ్డి,
డి.హెచ్.ఆర్ తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి, సెల్ :9440226993

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No:07/2015
IN
O.S.No: 15/1997

Between :
పసుపులేటి చెన్నకేశవులు (డైడ్) L.R
పసుపులేటి జయసూర్య ఎలియాస్
అప్పినేని జయసూర్య ...... డి.హెచ్.ఆర్‌లు
Vs
నాగిశెట్టి బుచ్చి వీరయ్య వగైరాలు ......జె.డి.ఆర్ లు

To

JDR3) నాగిశెట్టి శ్రీనివాసరావు
S/o బుచ్చి వీరయ్య, D.No: 7-121/1,
పోస్ట్ ఆఫీస్ గల్లి, పండరీపురం, చిలకలూరిపేట టౌన్, పల్నాడు జిల్లా. (JDR NO 3)

పై నెంబరు ఈపిలో కోర్టు వారు పాస్ చేసిన 15/1997 దావా తాలుకు డిక్రీని బట్టి విక్రయ పత్రం వ్రాయించి ఇప్పించవలసినదిగా ORDER 21 RULE 34 (2) C.P.C ప్రకారం డ్రాఫ్ట్ సేల్ డీడ్ దాఖలు చేసినందున, మీ నోటీసు నిమిత్తం పై కోర్టువారు 30-12-2024న తేదికి వాయిదా వేసియున్నారు. పై కేసు విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట పై తేదిన ఉదయం 10.30 ని.లకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై కేసు విచారించబడి తీర్మానించ బడునని తెలుసుకొనేది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి **ఇట్లు**
23-12-2024 **పంచాగ్నుల రమేష్**
అడ్వకేట్ ఫర్ డి.హెచ్.ఆర్
అద్దంకి, బాపట్ల జిల్లా.
సెల్ : 9948788290

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు

OS No.686/2023

Between:
Tadichetti Venkateswara Rao ...వాది
వర్సెస్
వేల్పూరి నరసింహరావు ...ప్రతివాది
టు
వేల్పూరి నరసింహరావు తండ్రి వీరబ్రహ్మం, హిందూ, 50సం॥, వ్యవసాయం, రెసిడెన్సీ. చిన గాదెలవర్రు గ్రామం, చుండూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిపర్యాయములు శ్రీకోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పంపిననూ సదరు నోటీసులు మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు దావా వాయిదా ది.27-12-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా కాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ఉ.10-30 ని॥లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. అట్లు హాజరు కాని ఎడల సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం//

వాయిదా:27-12-2024
తెనాలి,
తేది:24-12-2024

ఇట్లు
కోగంటి శివశంకరరావు,
అడ్వకేట్,
మారీసుపేట, తెనాలి-2,
సెల్.నెం.9701997724.

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, నూతక్కి గ్రామం, డోర్ నెం:1-304 కాపురస్తులు లేటు. వల్లూరు.సూర్యనారాయణ ఉరఫ్ సూరయ్య గారి కుమారుడు వల్లూరి వెంకటేశ్వర రావు, వయస్సు 58 సం.లు గారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ అయిన వల్లూరి వెంకటేశ్వర రావు గారికి వారి తండ్రి గారు అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, నూతక్కి గ్రామం, డోర్.నెం. 1-304 నివాసి వల్లూరు రామయ్య గారి కుమారుడు వల్లూరు సూర్యనారాయణ ఉరఫ్ సూరయ్య గారు ది.01-09-2016 తేదిన S.R.O మంగళగిరి నందు ఒక వీలునామా రిజిస్టార్ కాబడినది. సదరు వీలునామా రిజిస్ట్రర్ నెం. BK III 145/2016 తేది.01-09-2016 న రిజిస్ట్రార్ కాబడినది. అయితే ఇటీవల నా క్లయింట్ యొక్క తండ్రి వల్లూరు సూర్యనారాయణ ఉరఫ్ సూరయ్య గారు ది.14-12-2022 న నూతక్కి గ్రామంలో చనిపోయినారు. నా క్లయింట్ యొక్క తండ్రి చనిపోయినందున వీలునామాలో వ్రాసి రిజిస్ట్రార్ కాబడిన ఆస్థి నా క్లయింట్‌నకు సంక్రమించి తదాది నుండి నేటి వరకు సదరు స్థిరాస్తిని నా క్లయింట్ సర్వసంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో నిర్వివాదముగా అనుభవించు చున్నది. సదరు సంక్రమించిన భూమిని వెబ్ ల్యాండ్, అడంగల్ నందు మరియు రెవిన్యూ రికార్డులో పేరు నమోదు చేసుకొనుటకుగాను శ్రీ మంగళగిరి తహసిల్దార్ వారికీ అర్జీలు దాఖలు చేసియున్నారు.

షెడ్యూలు:- నా క్లయింట్ అయిన వల్లూరు వెంకటేశ్వర రావు స్వాధీన పరచుకొని సమస్త హక్కులతో అనుభవించుచున్న గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, రామచంద్రాపురం గ్రామా పంచాయతి గ్రామా డి.నెం.86-D లో య.0.70 1/2 సెంట్లు మరియు డి.నెం.86-C1 లో య.0.42 1/2 సెంట్లు లో య 1.13 సెంట్లు భూమికి హద్దులు:-
తూర్పు: బి షెడ్యూల్ దాఖలా ఆస్థి హద్దు
దక్షిణం: సర్కార్ డొంక హద్దు
పడమర: వల్లూరు వెంకటేశ్వర రావు గారి భూమి హద్దు
ఉత్తరం: తాడికొండ సాంబశివ రావు భూమి హద్దు
తిరిగి పడమర: తాడికొండ సాంబశివ రావు భూమి హద్దు
తిరిగి ఉత్తరం: గరికపాటి రామారావు భూమి హద్దు
ఈ హద్దుల మధ్య య 1.13 సెంట్లు శేరి మెరక భూమి మాత్రమే.

షెడ్యూలు:- నా క్లయింట్ అయిన వల్లూరు వెంకటేశ్వర రావు స్వాధీన పరచుకొని సమస్త హక్కులతో అనుభవించుచున్న గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, రామచంద్రాపురం గ్రామా పంచాయతి గ్రామా డి.నెం.87-2 లో య.0.23 సెంట్లు మరియు డి.నెం.87-1 లో య.0.09 సెంట్లు లో య 0.60 సెంట్లు మొత్తం య 0.92 సెంట్లు భూమికి హద్దులు:-
తూర్పు: ఆలపాటి సాంబయ్య గారి భూమి హద్దు
దక్షిణం: జాయింట్ బోరు స్థలము హద్దు
తిరిగి తూర్పు: జాయింట్ బోరు స్థలము హద్దు
తిరిగి దక్షిణం: ఆలపాటి సాంబశివ రావు, శ్యామల అంజిరెడ్డి గార్ల భూమి హద్దు
పడమర: ఆలపాటి రామయ్య గారి భూమి హద్దు
ఉత్తరం: సూర్యదేవర నారాయణ గారి భూమి హద్దు
తిరిగి పడమర: సూర్యదేవర నారాయణ గారి భూమి హద్దు
తిరిగి ఉత్తరం: సూర్యదేవర నారాయణ గారి భూమికి పోయే కరెంటు నీటి కాలువ హద్దు
ఈ హద్దుల మధ్య య 0.92 సెంట్లు శేరి మెరక భూమి మాత్రమే.

ఈ ఆస్థి గురించి ఎవరికైన ఏ విధమైన క్లెయిమ్లుగాని, అభ్యంతరములు వగైరాలు గాని, వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోగ నాకు గాని, శ్రీ మంగళగిరి తహసిల్దార్ వారికీ, లికిత పూర్వరంగా తెలియజేయవలసిందిగా కోరటమైనది. గడువు లోపల ఎటువంటి అభ్యంతరాలు రాని యెడల షెడ్యూల్ ఆస్థి నిష్పేచి ఆస్తిగా భావించి వల్లూరు వెంకటేశ్వర రావు అను నా క్లయింట్ యొక్క పేరును నమోదు చేయబడును అని ఇందుమూలంగా తెలియజేయుటమైనది.

మంగళగిరి,
తారీఖు:24-12-2024

బుల్లా చందు,B.Tech, B.L
బుల్లా రమేష్ బాబు,B.A.,L.L.B.
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ ఆఫ ఆంధ్రప్రదేశ్.
డోర్ నెం.5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్:9394076578.

ప్రకటన

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 244/2004

Between :
1) ఓరుగంటి రాఘవరెడ్డి (డైడ్) &
6 గురు ఇతరులు ...... వాదులు
And
1) భీమనాదం వెంకటేశ్వర రెడ్డి (డైడ్)
&14 మంది ఇతరులు .... ప్రతివాదులు

To

దేవరపల్లి అరుణ **(6వ ప్రతివాది)**
W/o కోటిరెడ్డి, R/o సంగటి గుంట,
రెడ్ల బజార్, గుంటూరు (V & Town)

పై నంబరు దావాలో పైకోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు దయ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో తేది 31-12-2024న ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ తరుపు వకీలు గానీ హాజరై తెలుపుకొన వలయును లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలుసుకునేది.

వాయిదా తేది : 31-12-2024

అద్దంకి **ఇట్లు**
తేది :22-12-2024 **నాదెండ్ల హరిబాబు**
వాది తరపు న్యాయవాది,
అద్దంకి

28, 29 తేదీల్లో పల్నాడు బాలోత్సవం

- బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరవిందబాబు
- 200కుపైగా పాఠశాలల నుండి హాజరుకానున్న 12 వేల మంది విద్యార్థినీ విద్యార్థులు
- 60కుపైగా అంశాల్లో పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేలా వినూత్న అంశాలతో పల్నాడు బాలోత్సవం నిర్వహించడం అభినందనీయమని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఈ నెల 28, 29 తేదీలలో జరగనున్న పల్నాడు బాలోత్సవం పిల్లల పండుగ-2 బ్రోచర్‌ను ఎమ్మెల్యే నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహ, దేశభక్తి, అభ్యుదయ భావాలు పెంపొందించడంతో పాటు అంతరించిపోతున్న దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు పల్నాడు బాలోత్సవం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. బాలోత్సవం విజయవంతానికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. పల్నాడు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు మాట్లాడుతూ గతేడాది ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయని, ఈ ఏడాది కూడా జయప్రదం కావడానికి

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు, నిర్వాహకులు

పాఠశాలల ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని కోరారు. గతేడాది రెండ్రోజులపాటు జరిగిన కార్యక్రమంలో 10 వేల మందికి పైగా విద్యార్థులు తమకు ఇష్టమైన ఆట, పాటలు, వివిధ కళలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి తమ ప్రతిభ చాటారని అన్నారు. అదే స్ఫూర్తితో రానున్న శని, ఆదివారాల్లోనూ పోటీలను నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని పాలడుగు నాగయ్య చౌదరి - కొత్త రఘురామయ్య కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 200కు పైగా పాఠశాలల నుండి 12 వేల మంది విద్యార్థులు 60కు పైగా కళా రూపాలను ప్రదర్శించనున్నట్లు వివరించారు. పిల్లల సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారిలో మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు బాలోత్సవాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఉత్సవాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, కమిటీ సభ్యులు కె.రామారావు పాల్గొన్నారు.

పల్నాడు కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

క్రిస్మస్‌ను కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా నిర్వహించుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. జిల్లా ప్రజలు, అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

అప్పులు చేసి వ్యాపారి పరారీ?

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో ఎరువుల వ్యాపారం చేసే వ్యక్తి అప్పులు చేసి పరారైనట్లు పుకార్లు వస్తున్నాయి. సుదీర్ఘకాలంగా పట్టణంలో నివాసం ఉంటూ ఎరువుల వ్యాపారం చేస్తున్న వ్యక్తి తన సమీప బంధువులు, మిత్రుల నుండి రూ.కోటిన్నర నుండి రెండు కోట్ల వరకూ అప్పులు చేసి గత వారం రోజులుగా కనిపించకపోవటంతో అప్పులిచ్చిన వారు ఆరా తీస్తున్నారు. ఇతను ఒక ప్రముఖ దేవాలయ సేవా కమిటీలో కీలక పదవిలోనూ కొనసాగుతున్నాడు. తనకున్న సిరాస్తిని కూడా ఇటీవల కాలంలో అమ్ముకున్నట్లు సమాచారం. ఇటీవల పట్టణంలో ప్రైవేటు చీటీ వ్యాపారం చేసే మరోక వ్యక్తి కూడా పెద్ద ఎత్తున అప్పులు చేసి పరారైనట్లు సమాచారం. ఒక మహిళ కూడా తనకు ఉన్న అప్పుల నేపథ్యంలో పలువురికి నోటీసులు జారి చేశారని తెలిసింది.



పెరియార్ రామస్వామికి ఘన నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి వర్ధంతి వేడుకలు సత్తెనపల్లి పట్టణంలోని బీసీ సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. పెరియార్ చిత్రపటానికి నాయకులు షేక్ చిన్న షరీఫ్ పూలమాలు వేసి నివాళ అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కంటే సాంఘిక సమానత్వం మిన్న అన్న నినాదంతో పోరాటం చేసిన పోరాట యోధుడు పెరియార్ రామస్వామి అని కొనియాడారు. సమాజంలోని అన్ని కులాల వారికి సమానంగా దేవాలయాల్లో ప్రవేశాలు కల్పించాలని వాదించారని చెప్పారు. దేశంలో మొదటిగా పట్టణ ప్రాంతాల్లో కుళాయి ద్వారా తాగునీటి సరఫరా చేయించిన ఘనత పెరియార్ రామస్వామికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జి.ప్రభాకర్‌రావు, సి.హెచ్.అంకమ్మరావు, జి.గోవిందు, కె.దస్తగిరి, కె.నరసింహారావు, జి.విజయకుమార్ పాల్గొన్నారు.

పెదగార్లపాడు సభలో 22 అర్జీలు

ప్రజాశక్తి -దాచేపల్లి

మండలంలోని పెదగార్లపాడులో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో 22 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ కుటుంబరావు తెలిపారు. వీటిని ఆన్‌లైన్ చేసి సమస్యలను త్వరగానే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో నెమలిరెడ్డి, డిటి రాజా, ఆర్ఐ శరత్‌కుమార్, వీఆర్వో గిరి, షేక్ సుభాని పాల్గొన్నారు.

తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్నీ కొనుగోలు చేస్తాం : జీవీ

ప్రజాశక్తి-ఈపూరు

రైతులకు పంట నష్టపరిహారం అందించడంతోపాటు తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడతామని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వర్షం కారణంగా మండలంలోని కొండ్రముట్ల, సత్యనారాయణపురం గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంటలను మంగళవారం ఆయన పరిశీలించి నష్టంపై రైతులతో మాట్లాడారు. పంట నష్టం అంచనా నివేదికను తయారు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలుకు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం 75 కిలో బస్తాను రూ.1740లకు కొనుగోలు చేసి 24 గంటలలో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. రైతులకు పంట బీమా పరిహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టామన్నారు. ఎన్ఎస్‌పి కాల్వల్లో పూడికతీయటకు సిఎం నిధులు విడుదల చేశారని, కాల్వల్లో నీటి సరఫరా ఆపేసిన అనంతరం పనులను ప్రారంభిస్తామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ వరికెపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎడిఎ బి.రవిబాబు, ఏవో ఆర్.రామారావు, టిడిపి పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జగ్గారావు, మండల అధ్యక్షులు టి.బాలయ్య, సాగునీటి సంఘం అధ్యక్షులు జి.వేణు, ఐ.కోటేశ్వరరావు, బి.రామయ్య పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాల కోసం సిపిఎం వినతి

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని టిడ్కో గృహాలకు దగ్గరగా ఉన్న సుందరయ్య కాలనీలో సుమారు 350 కుటుంబాలకు పైగా గత 20 ఏళ్ల నుండి నివాసం ఉంటున్నారని, వారికి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, నాయకులు శివరామకృష్ణ కోరారు. ఈ మేరకు పట్టణంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో వీధిలైట్లను ఏర్పాటు చేయాలని, గృహాలకు విద్యుత్ సదుపాయం కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు. వెల్లటూరు రోడ్డులోని వికలాంగుల కాలనీలో నివాసం ఉంటున్న 100 వికలాంగ కుటుంబాలకు, వెనుపూస వాగు కాలనీలో నివాసం ఉంటున్న 200 మంది పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, తాగు నీటి వసతి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమస్యలపై గతంలోనూ పలుమార్లు విన్నవించామని గుర్తు చేశారు.

సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జెసి సూరజ్ గనోరే

ధాన్యం కొనుగోలు ప్రారంభించండి : జెసి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద పంటను సకాలంలో మద్దతు ధరకు కొనాలని అధికారులకు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనుంజయ్ సూచించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో ఆయన మంగళవారం సమీక్షించారు. ధాన్యం కొనుగోలుతోపాటు రెవెన్యూ సదస్సులు, ప్రజా సమస్యల పరిష్కారంపై ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం దిశగా అధికారులు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన కొనుగోళ్లను ప్రారంభించాలన్నారు. రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని కోరారు. సమీక్షలో డిఆర్ఒ మురళీకృష్ణ, తహశీల్దార్లు పాల్గొన్నారు.

యూఎస్ సైబర్ సెక్యూరిటీ రంగంలో నాగార్జున సాగర్ యువకుడి సత్తా

ప్రఖ్యాత స్టేట్ స్ట్రీట్ కంపెనీ బిజినెస్ డైరెక్టర్‌గా, వైస్‌ప్రెసిడెంట్‌గా బాధ్యతలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం నాగార్జునసాగర్‌కు చెందిన బొల్లా బాల అచ్యుత శ్రీపాదు అమెరికాలోని సైబర్ సెక్యూరిటీ రంగంలో విశేష ప్రతిభ కనబరచి ప్రముఖ కంపెనీల నుంచి ప్రశంసలు పొందుతున్నారు. ఐడెంటిటీ అండ్ యాక్సెస్ మేనేజ్మెంట్ టెక్నాలజీలలో, ఆధునిక నియంత్రణా పద్ధతుల ద్వారా కనిపెట్టిన సాంకేతిక పరిజ్ఞానం ప్రముఖ కంపెనీల డేటా భద్రతను పెంపొందించడంలో కీలకంగా మారింది.కస్టమర్ డేటా ప్రైవసీ, నియంత్రణలలో బా అచ్యుత శ్రీపాదు కృషి ప్రముఖ రంగాలకు ఒక ఆదర్శంగా నిలిచింది. బాల అచ్యుత శ్రీపాదు 2013లో గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసి, 2017 లో అమెరికాలోని న్యూయార్క్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సైబర్ సెక్యూరిటీలో ఎంఎస్ పూర్తి చేశారు. యూఎస్‌లోని ప్రఖ్యాత స్టేట్ స్ట్రీట్ కంపెనీ బిజినెస్ డైరెక్టర్‌గా, వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. రైతు కుటుంబం నుంచి అగ్రరాజ్యంలోని సైబర్ సెక్యూరిటీ రంగంలో సత్తాచాటుతున్న అచ్యుత శ్రీపాదుకు పలువురు అభినందనలు తెలిపారు.

మాదకద్రవ్యాల నిరోధానికి పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, అమ్మకాలు అరికట్టేందుకు ఎన్ సీ ఆర్ డీ కమిటీలోని అధికారులందరూ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సమన్వయంతో పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి ఎన్‌సీఆర్‌డి కమిటీ (డ్రగ్స్, మాదక ద్రవ్యాలు అరికట్టడం) సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డి-అడిక్షన్ సెంటర్లలో మాదక ద్రవ్యాలు వినియోగించి చికిత్సకోసం వచ్చే రోగుల వివరాలను పోలీసులకు అందించాలన్నారు. విద్యాసంస్థల్లో, పరిసరాల్లో మాదక ద్రవ్యాల వినియోగం, అమ్మకాలను అరికట్టడానికి, అవగాహన కల్పించటానికి పోలీసులు, రెవెన్యూ అధికారులతో కలిసి ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌తో కలిపి నార్కోటిక్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ శాఖ వసతి గృహాలలో పర్యవేక్షణ కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, హాస్టల్స్‌లోకి బయట వ్యక్తులు రాకుండా, రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ షాపులలో వైద్యుని సిఫార్సులు లేకుండా మత్తు కలిగించే మందులు విక్రయించకుండా డ్రగ్స్ కంట్రోలర్ అధికారులు నిరంతరం సిఫార్సు చేయాలన్నారు. రైల్వే, ఆర్టీసీ, ప్రైవేటు బస్సులలో మాదక ద్రవ్యాలు రవాణా లేకుండా తరచూ ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలో క్రైం హాట్ స్పాట్‌గా గుర్తించిన ప్రాంతాల్లో సంబంధిత స్థానిక సంస్థల ద్వారా విద్యుత్ దీపాలు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాలు అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు, నమోదు చేసిన కేసులు తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తూ పట్టుబడిన వారి ద్వారా అమ్మకాలు చేస్తున్న వారిని, సరఫరా చేస్తున్న వారి వివరాల కోసం పూర్తిగా విచారణ చేసి కేసులు నమోదు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. రైల్వేలో మాదకద్రవ్యాలు సరఫరా చేస్తూ పట్టుబడిన వారి వివరాలను స్థానిక పోలీస్ అధికారులకు అందిస్తే, దీనిలో స్థానికంగా భాగస్వాములైన వారి వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యా సంస్థలు, వసతి గృహాల్లో మాదకద్రవ్యాలు వినియోగం జరగకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించేదుకు వీలుగా సంబంధిత అధికారులతో కలిసి నార్కోటిక్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగంకు అవకాశం ఉన్న ప్రాంతాలను క్రైం హాట్ స్పాట్‌గా గుర్తించి పోలీసులతో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, డిఇఒ సి.వి.రేణుక, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి షేక్.మహబూబ్‌షరీఫ్, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు, డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

30పేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

క్రిస్మస్ పండుగ సందర్భంగా టీడీపీ నేత చావలి ఉల్లయ్య ఆధ్వర్యంలో మంగళగిరి- తాడేపల్లి కార్పొరేషన్ పరిధి యర్రబాలెం స్పెన్సర్ సెంటర్ కు చెందిన 30 పేద కుటుంబాలకు మంగళవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు చావల ఉల్లయ్య మాట్లాడుతూ... రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో క్రిస్మస్ పండుగ సందర్భంగా 30 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశామన్నారు. ఒక్కో కుటుంబానికి 10 కేజీల బియ్యం, కేజీ నూనె, అర కిలో కందిపప్పు, అర కేజీ బెల్లం, చింతపండు, గోధుమపిండి, ఉల్లిపాయలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చావలి మణికంఠ, మహేష్, గంగాధర్ పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్‌లో దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి రూరల్

తెనాలి పట్టనంలోని యడ్ల లింగయ్య కాలనీలో మంగళవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ట్రూ లివంగ్ హోప్ ఛారిటీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ మట్టుపూడి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గురిందపల్లి పవన్‌కుమార్, గురిందపల్లి బుల్లెబ్బాయి, అమర్తలూరి రత్నప్రకాష్, నవీన్, జయరావు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై 27న వైసిపి పోరుబాట : అంబటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తుళ్లూరులో విద్యుత్ పోరుబాట పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచకుండా తగ్గిస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఇబ్బడి ముబ్బడిగా ఛార్జీలు పెంచుతున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. గుంటూరులోని తన కార్యాలయంలో మంగళవారం రాత్రి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఈనెల 27న గుంటూరులో పోరుబాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఛార్జీలను తగ్గించకపోగా 25 నుంచి 55 శాతం పెంచేశారని రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఈ ఆరు నెలల్లో సంపద సష్టించకపోగా పన్నుల రూపంలో మరింత భారం మోపుతున్నారని ఆక్షేపించారు. ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు, మరోవైపు అన్నింటా బాదుడే బాదుడు.. చంద్రబాబు పాలనా వైఫల్యానికి నిదర్శనమని అంబటి అన్నారు. నవంబరులో తొలి విడతగా ఆరు వేల కోట్లు, జనవరిలో మరో 9 వేల కోట్ల భారం మోపతున్నారని తెలిపారు. ఐదేళ్ళ విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న మాట కూడా తప్పిన చంద్రబాబు తన నైజాన్ని మరోసారి చాటుకున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే, వాటిని పగలగొట్టాలని రైతులను రెచ్చగొట్టిన చంద్రబాబు, అధికారంలోకి రాగానే అవే స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. జాతీయ రహదారులపై ఉన్న టోల్ గేట్లను జిల్లా రహదారులపై పెట్టాలన్న ఆలోచనతో ప్రజలపై విపరీతంగా భారం మోపడానికి సిద్ధం అవుతున్నారని అన్నారు. ఆరు నెల్లో గుంతలు పూడ్చి టోల్ గేట్లతో కొత్త రోడ్లు వేస్తామని గొప్పగా చెప్పుకుంటున్నారని ఇదే సంపద సృష్టి అంటే అని ప్రశ్నించారు. ఆరు నెల్లో రూ.65,590 కోట్లు అప్పులు చేశాడన్నారు. . ఇవి కాకుండా బడ్జెటేతర అప్పులు మరో రూ.9 వేల కోట్లని తెలిపారు. రాజధాని పేరుతో రూ.31 వేల కోట్లు, అమరావతికి మరో రూ.21 కోట్ల రుణం సమీకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. అమ్మకం పన్ను గతేదాది ఇదే సమయంతో పోల్చితే రూ.1000 కోట్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల ఆదాయం కూడా మరో రూ.1000 కోట్లు తగ్గిందన్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి రూ.3వేలు ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినా ఇప్పటికీ జగన్‌పై ఆరోపణలు చేసి కాలం వెళ్లబుచ్చుతున్నారని అన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : 27న వైసిపి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తాడికొండ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, గుంటూరు నగర డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు) కోరారు. మంగళవారం గుంటూరులోని తాడికొండ నియోజకవర్గ వైసిపి కార్యా లయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా బాల వజ్రబాబు మాట్లాడుతూ తాడికొండ అడ్డరోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఉదయం 10 గంటలకు జరిగే నిరసన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల కిషోర్, మార్పుల శివరామిరెడ్డి,బొర్రా వెంకటేశ్వర్ రెడ్డి, ముప్పాళ్ళ మనోహర్, కొప్పుల శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీల మధ్య అనైక్యతే వెనుకబాటుకు మూలం : కేసన

ప్రజాశక్తి మంగళగిరి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

అనాదిగా అణగారిన వర్గాల వెనుకబాటుకు మనువాద బ్రాహ్మణీయ కుల వ్యవస్థ కారణమైతే, నేటి ఆధునిక ప్రజాస్వామ్య యుగంలో ఎందరో బీసీలు చట్టసభల సభ్యులుగా, మంత్రులుగా ఉన్నప్పటికీ ఆత్మగౌరవంతో మన లేకపోవడానికి బీసీల మధ్య అనైక్యతే ఈనాటి అన్ని రకాల వెనుకబాటుతనానికి మూలం అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నూజివీడులో గౌడ సంఘీయుల ఆధ్వర్యంలో నిర్వహించిన గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చోటు చేసుకున్న దురదృష్టకర సంఘటనలు, ఆ తదనంతర పరిణామాలపై బీసీ సంఘాల నాయకులు మీడియా ముఖంగా, ముఖ్యంగా సోషల్ మీడియాలో వెలిబుచుతున్న అభిప్రాయాలు, బీసీల మధ్య అనైక్యతను మరింత పెంచుతూ, మానసిక దుర్బలత్వానికి కారణమవుతున్నాయన్నారు. కుల- మత(ప్రాంతీయ- భాషా భేదాలతో నిమిత్తం లేకుండా, గాంధీ- నెహ్రూ- పటేల్ వంటి జాతీయ నాయకుల, మహనీయులైన పూలే-అంబేద్కర్ల వంటి సామాజిక పరివర్తకుల జయంతి-వర్ధంతులతో పాటు, అనేక చోట్ల వారందరి విగ్రహావిష్కరణలను సానుకూల వాతావరణంలో ఎట్టి గొడవలు లేకుండా, అన్ని వర్గాల వారు సమైక్యంగా జరుపుకుంటూ వస్తున్నారన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, రైతు బాంధవుడు, పేదల పాలిట పెన్నిధి, బడుగుల ఆశాజ్యోతి అయిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ సందర్భంగా జరిగిన సంఘటన బీసీల మధ్య, బీసీ నాయకుల మధ్య పొరపొచ్చాలకు కారణం కావడం విచారకరమన్నారు. కుల సంఘంగా నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టి, వివిధ కుల సంఘ నాయకులను లేదా బీసీ సంఘ నాయకులతో కార్యక్రమం నిర్వహించకుండా, రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులను పిలవడం వల్లే ఇట్టి అనిచ్చితికి కారణమైందన్నారు. జరిగిన సంఘటన మరెక్కడా పునరావృతం కాకుండా ఈనెల 29వ తేదీ ఆదివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాలన్నింటినీ పవిత్ర నదీ జలాలతో అభిషేకించడం ద్వారా ప్రాయశ్చిత్త శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా బీసీ నాయకులకు, మొత్తం బీసీ సమాజానికి శంకరరావు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగునల శ్రీనివాస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి హనుమంతరావు,దానా గౌడ్, సాంబశివరావు తదితరులు మాట్లాడారు.

నగర ప్రజలకు మేయర్ క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గుంటూరు

నగర ప్రజలకు మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, ఈ క్రిస్మస్ మీ జీవితంలో సంతోషాన్ని నింపాలని, మీ ఇంట ఆనందపు కాంతులు వెదజల్లాలనికోరుకుంటూ నగర ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.

పండుగపూటా ఆర్‌పిలకు పస్తులేనా : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పనిచేస్తున్న ఆర్‌పిలకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతన బకాయిలు విడుదల చేయాలని సిఐటియు గుంటూరు నగర తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. ఆర్‌పిలకు గత మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వట్లేదని, రేపు క్రైస్తవుల ముఖ్యమైన పండుగ క్రిస్మస్, మరో 15 రోజులలో సంక్రాంతి కూడా వస్తుందని, పండుగ రోజుల్లోనూ ఉద్యోగులు జీతాలు రాక పస్తులు ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయన అన్నారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలకు సంబంధించి వేతనాలు విడుదల కావాల్సి ఉందని, మరో వారం రోజుల్లో డిసెంబర్ నెల కూడా ముగుస్తుందన్నారు. కావున చాలీ చాలని వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకపోవటం వల్ల కుటుంబాలు కూడా గడవక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వేతన బకాయిలు ఇవ్వాలని కోరారు.

27న రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్ల ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

రాజస్థాన్ రాష్ట్రం, జైపూర్‌లో జనవరి 7 నుండి 13వ తేదీ వరకు జరిగే సీనియర్ జాతీయ వాలీబాల్ క్రీడా పోటీలకు ఆంధ్ర రాష్ట్రం నుండి సీనియర్ మహిళా, పురుషుల జట్టు ఎంపికలను డిసెంబర్ 27న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి ఉన్న జిల్లాలోని సీనియర్ వాలీబాల్ మహిళా, పురుష క్రీడాకారులు ఉదయం 7 గంటలకు ఆధార్‌కార్డు, నేటివిటీ సర్టిఫికెట్ , 10 పాస్‌పోర్ట్ సైజ్‌ఫోటోలతో విజయవాడలోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ వాలీబాల్ కోర్టులో హాజరు కావాలని తెలిపారు.

కంచర్లపాలెంలోవిద్యుత్ బిల్లులను తగలబెడుతున్న నాయకులు

విద్యుత్ బిల్లుల దహనం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా వినియోగదారులు, రైతులు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఎం సీనియర్ నాయకులు మొలకా శివ సాంబిరెడ్డి కోరారు. సిపిఎం నాయకులతో కలిసి మంగళవారం రూరల్ గ్రామం కంచర్లపాలెంలో విద్యుత్ బిల్లులను పరిశీలించారు. చుక్కపల్లి భాస్కరరావుకు 76 యూనిట్లకు 196 రూపాయల బిల్లు రాగా. ట్రూ అప్ చార్జీల పేరుతో రూ. 439 అదనపు బిల్లు రావటం వినియోగదారుల మీద భారం వేయటం కాదా అని శివ సాంబిరెడ్డి ప్రశ్నించారు. సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచి చుక్కపల్లి ప్రభాకరరావు మాట్లాడుతూ చిన్న షాపులకు, రేపు ఇళ్లకు అటు తరువాత వ్యవసాయ పంపు సెట్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించే ప్రమాదాన్ని ప్రజలు, రైతులు తక్కువచేసి చూడవద్దని కోరారు. అనంతరం విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిల్లులను తగలబెట్టారు. కార్యక్రమంలో కాసాని నరసయ్య, చుక్కపల్లి లక్ష్మీనారాయణ, ఎర్రగుంట దేవ సహాయం, వానగుంట్ల ఎలమంద, నిన్నే పాములు ఎలమంద, చిన్నబ్బాయి గాలి కోటేశ్వరరావు, కొంగర సాంబశివరావు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయండి

వ్యాపారులకు పట్టణ సిఐ ప్రభాకరరావు సూచన

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

నేర నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పట్టణ సిఐ పి.ప్రభాకరరావు అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుపై అర్బన్ ఎస్ఐ సంధ్యారాణి, సిబ్బందితో కలిసి పట్టణంలో మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రహదారికి ఇరువైపుల ఉన్న షాపుల వద్దకెళ్లి సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని వ్యాపారులను కోరారు. షాపు ముందర రహదారిని కవర్ చేస్తు సిసి కెమెరాలను ఏర్పాటు చేయటం వలన షాపుల వద్ద పార్కింగ్ చేసే వాహనాలు దొంగతనాలకు గురయ్యే అవకాశం ఉండదన్నారు. పట్టణంలో ఇప్పటికే ప్రధాన రహదారి కూడళ్ల వద్ద కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ సహకారంతో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని, పట్టణ ప్రధాన రహదారులన్ని సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉంటే నేరాలను చాలావరకు అదుపు చేయవచ్చునని, ఇందుకు వ్యాపారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

29న క్రైస్తవ పాటల పోటీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈనెల 29న క్రైస్తవ పాటలు పోటీలను స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న అంబేద్కర్ భవన్లో నిర్వహిస్తామని అందెల సౌరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు వరుసగా రూ.3000, రూ.2000, రూ.1000 బహుమతులతోపాటు జ్ఞాపికలు అందిస్తామని, కన్సోలేషన్ బహుమతి కింద ముగ్గురికి రూ.500 చొప్పున అందిస్తామని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనేవారు రూ.100 ప్రవేశరుసుం చెల్లించాలని, పాల్గొన్న వారికి భోజన వసతి కల్పిస్తామని, ఇతర వివరాలకు 9951197170 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పాముకాటు బాధితుడికి సిఎం సహాయనిధి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం నాగులవరంలో ఇటీవల పాముకాటుకు గురై చికిత్స పొందిన జక్కల అచ్చయ్యకు టిడిపి కార్యాలయంలో రూ.50 వేల సిఎం సహాయ నిధి చెక్కును మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకుడు శ్రీరామమూర్తి, శివనాగు, శివ పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి కోసం వినతి

ప్రజాశక్తి - దాచేపల్లి

వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు, కొణిజేటి రోశయ్య విగ్రహాల ఏర్పాటుకు అనుమతి కోరుతూ మంగళవారం నగర పంచాయతీ కమిషనర్ అప్పారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వాసవి సేవా సమితి అధ్యక్షులు. దాచేపల్లి వాసవి సేవా సమితి వ్యవస్థాపకులు గరిణె పుల్లారావు, 11వ వార్డు కౌన్సిలర్ నాగుబండి గురువులు, కామిశెట్టి గురుమూర్తి, బొడ్డు ముక్కంటి, కాకుమాను నరసింహారావు (తాతయ్య) పాల్గొన్నారు.

రైతుకు సాయం లేదు.. తల్లికి దీవెనా రాలేదు..

- ఖరీఫ్ ముగిసినా అమలవ్వని అన్నదాత సుఖీభవ
- విద్యా సంవత్సరం సగం పూర్తయినా విద్యార్థుల తల్లులకు నిరాశే
- సూపర్-6 పథకాల అమలులో ప్రభుత్వం తాత్సారం
- మూడు సిలిండర్లు ఉచితమన్నా లబ్ధిదార్లకు జమవ్వని నగదు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మరో వారం రోజుల్లో కొత్త సంవత్సరం రానుంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఇప్పటి వరకూ పింఛన్ల పెంపు, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకం మాత్రమే అమలులోకి వచ్చింది. అదికూడా లబ్ధిదార్లకు నగదు సరిగా జమ కావడం లేదనే విమర్శలు వస్తున్నాయి. నగదు జమలో సమస్యలుంటే 1967 నంబర్‌కు ఫోన్ చేయాలని ప్రచారం చేసినా ఆ నంబర్ కలవడం లేదని లబ్ధిదార్లంటున్నారు. ఇక మిగతా పథకాలు ఎప్పటి నుండి అమలు చేస్తారనే ప్రశ్నలు ప్రజల నుండి వస్తున్నాయి. అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిన వారు ఇప్పుడు వాటి అమలుకు మీనమేషాలు ఏమిటని అంటున్నారు. పైగా ఆర్థిక పరిస్థితి బాగా లేదని చెప్పడం, పథకాల అమలుకు అధ్యయన కమిటీ పేరుతో కాలయాపన ఏమిటనే ప్రశ్నలూ వస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థులకు తల్లిదీవెన పథకం కింద రూ.15 వేలను ఎప్పుడు జమ చేస్తారా? అని తల్లులు నిరీక్షిస్తున్నారు. ఇప్పటికే నానా అగచాట్లు పడి ఫీజులు చెల్లించామని గుర్తు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై అధ్యయన కమిటీ వేశారు. తెలంగాణాలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ అమలు చేయగా ఇక్కడ ఇబ్బందేమిటనే విమర్శలు వస్తున్నాయి. ఆర్టీసీకి ఇప్పటికే కోట్లాది రూపాయల చెల్లింపులు పెండింగులో ఉన్నాయి. వాటిని ఇవ్వాలి. ఇప్పుడు మహిళలకు ఉచిత ప్రయాణం అంటే ఆదాయంలో సగం పోతోంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీల రూపంలో భర్తీ చేయాల్సి ఉంటుంది. ప్రతి మహిళకు 18 ఏళ్ల దాటితే నెలకు రూ.1500, రైతులకు అన్నదాన సుఖీభవ పథకం కింద రూ.20 వేల పెట్టుబడి సాయం, నిరుద్యోగులకు భృతి ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్నాయి. వీటి అమలుపైనా ప్రభుత్వం స్పష్టతివ్వకపోవడం ప్రజల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

విద్యాసంస్థల్లో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు దేవ దూతలు, శాంటాక్లాజ్ తాత వేషధారణలతో అలరించారు. సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ ప్రాసస్త్యాన్ని వివరించారు. క్రిస్మస్ పండుగను ప్రేమ, కరుణకు ప్రతీకగా భావిస్తారని చెప్పారు. పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక గీతాంజలి స్కూల్‌లో వేడుకలు నిర్వహించగా గీతాంజలి విద్యాసంస్థల వ్యవస్థాపకులు వై.శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమంది చేసుకునే పండుగల్లో క్రిస్మస్ ఎంతో ప్రాముఖ్యమైనదని చెప్పారు. ప్రతి విద్యార్థి క్షమా, దయ వంటి గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులు పలు క్రిస్మస్ గీతాలను ఆలపించడంతోపాటు క్రిస్మస్ విశిష్టతను తెలిపే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కరెస్పాండెంట్ వై.లక్ష్మణ కిషోర్, ప్రిన్సిపల్ టి.కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సమాజంలో శాంతి, సద్భావాలను స్నేహాన్ని పెంపొందించాలని ఆ పార్టీ నియోజకరవర్గ ఇన్‌ఛార్జి రామచంద్రరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాగిడి బాబు, పుల్లారెడ్డి,

నాగరాజు, కొండలు, కొమ్ముకోటేశ్వరరావు, జయరాజ్, రాజరావు మాస్టారు పాల్గొన్నారు.

స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వేడుకలు నిర్వహించగా ముఖ్య అతిథిగా పాస్టర్ బిషప్ చాట్ల ఐజాక్ రాజు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడారు.

పలనాడు జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించగా ఫాస్టర్ టైటిన్స్, కళాశాల కరస్పాండెంట్ పఠాన్ నాగూర్‌వలి క్రిస్మస్ సందేశమిచ్చారు. సమాజం పట్ల, ప్రేమతో తమ జీవితాన్ని గడపాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపల్ శివభాస్కర్, సుధాకర్, సునీల్ కుమార్, రబ్బాని, లోకనాథ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

కొమ్మాలపాటి శ్రీధర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఏసు ప్రభువు చూపించిన నిస్వార్థ సేవా మార్గంలో నడిచిన నాడు ప్రతి రోజూ ఒక క్రిస్మస్ వేడుక అని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, సేవలతో కూడిన శాంతియుత జీవన మార్గాన్ని ప్రపంచానికి అందించిన ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రధాన చర్చీల వద్ద బందోబస్తు : ఎస్పీ

క్రిస్మస్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రధాన చర్చీల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా మంగళవారం రాత్రి నుండి ప్రార్థనలు నిర్వహిస్తారని, ఈ నేపథ్యంలో రాత్రి నుండి భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు సూచించారు. రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహించాలన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, ప్రశాంత వాతావరణంలో సంతోషంగా పండగను నిర్వహించుకోవాలని కోరారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుడిపూడి ఎస్టీ కాలనీలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న పిన్నమనేని పాములయ్య తదితరులు

సిపిఎం ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

క్రిస్మస్ సందర్భంగా సిపిఎం సత్తెనపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య ఆర్థిక సహాయంతో గుడిపూడి ఎస్టీ కాలనీ వాసులకు నిత్యావసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని పాములయ్య ఈ సందర్భంగా చెప్పారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడుతూ కాలనీలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మౌలానా అబ్దుల్ ఆఫీజి, జూనియర్ న్యాయవాదులు రవి, సాయి, సిపిఎం నాయకులు బి.శివయ్య, వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి, మరియమ్మ, ఆంజనేయులు, సురేష్ పాల్గొన్నారు.

ఆదాయ వనరుగా మంగళగిరి దేవస్థాన ప్రాంత అభివృద్ధి

ప్రసాద్ పథకం అమలుకు అధికారులతో కలెక్టర్ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద భక్తులకు మరిన్ని వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రసాద్ పథకాన్ని (తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మిక వృద్ధి డ్రైవ్) వినియోగించుకునేందుకు శుక్రవారం లోపు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మంగళగిరి లోని ఎంటిఎంసి కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసాద్ పథకంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాశస్త్యానికి ఎలాంటి విఘాతం జరగకుండా మరిన్ని సౌకర్యాల కల్పనకు చేపట్టవలసిన పనులపై ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఇందువల్ల భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ జనరేట్ అయ్యే విధంగా, అలాగే లోకల్ ఎంప్లాయ్ మెంట్ కూడా పెరిగే అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సదరు ప్రణాళికను కేంద్ర ప్రభుత్వానికి నివేదించి , అనుమతి పొందడంతో పాటు నిధులు కేటాయింపుకు చర్యలు తీసుకోవలసి వుందన్నారు. దేవాదాయ శాఖ మరియు టూరిజం శాఖ సంబంధిత శాఖల అధికారులతో ప్రణాళికను తయారు చేయవలసి వుందన్నారు. వారు తయారు చేసిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను ఈనెల 28వ తేదీ నా తప్పక పంపవలసి వుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశ ప్రారంభంలో ఇందుకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను ప్రదర్శించడం జరిగింది. ఈ సమావేశంలో యంటీయంసీ కమిషనర్ అలీం బాషా , దేవాదాయ అడిషనల్ కమిషనర్ రామమోహన్ రావు, జిల్లా అటవీ అధికారిణి హిమ శైలజ , జిల్లా టూరిజం అధికారిణి శ్రీరమ్య అద్దంకి , ఆలయ ఈఓ రామకోటి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్ ద్వారా బహుమతి తీసుకుంటున్న విద్యార్థిని

జిల్లాస్థాయిలో కెకె మున్సిపల్ స్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి - మంగళగిరి

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లాలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కేకే ఎంపిఎల్ హైస్కూల్ మంగళగిరి విద్యార్థిని షేక్ జిక్ర జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ దర్యావలి మంగళవారం తెలిపారు. గుంటూరు జిల్లా కలెక్టరేట్లో విజేతలకు రూ.2000 నగదు బహుమతి, మెరిట్ సర్టిఫికేట్, జాయింట్ కలెక్టర్ రంజిత్ భార్గవ్ అందజేసినట్లుగా చెప్పారు. విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించినట్లుగా తెలిపారు.

నారాకోడూరు జడ్‌పి హైస్కూల్ విద్యార్థులతో జెసి

నారాకోడూరు జడ్‌పిహెచ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చేబ్రోలు

జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన నారా కోడూరు జడ్‌పిహెచ్ విద్యార్థులను జెసి రంజిత్ భార్గవ అభినందించారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం ఏడుకొండలు తెలిపారు. 9 వ తరగతి విద్యార్థులు , ఎస్ కె నజ్మా (డిబేట్) ద్వితీయ స్థానం, పఠాన్ షమీ (వ్యాసరచన) తృతీయ స్థానంలో విజయం సాధించారు. విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్ , మెమెంటో, రూ. 2000/- చొప్పున క్యాష్ ప్రైజ్ బహుకరించారని తెలిపారు. విజేతలైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మిని ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

మంచినీటి పైపులను పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున రావు

తాగునీటి పైపులైన్ల పరిశీలన

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల పరిధిలోని రాయపూడిలోని ప్రగతి నగర్‌లో మంచినీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. పండుగ రోజుల్లో తాగేందుకు నీరు సరఫరా కాకపోవడంతో స్థానికులు సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావు మంగళవారం సిబ్బందితో కలిసి ప్రగతి నగర్ వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. సాధారణంగా తాగునీరు సరఫరాకు సంబంధించిన పైపులలో ఇబ్బందుల వల్ల సమస్య ఏర్పడుతుందని, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి చెప్పారు.

సెప్టిక్ ట్యాంక్‌లోని వ్యర్థాలు బహిరంగ ప్రదేశంలో డంప్ చేయొద్దు

మంగళగిరి రూరల్ ఎస్ఐ వెంకట్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశంలో డంపింగ్ చేయకూడదని యజమానులు, డ్రైవర్లు, సిబ్బందినీ మంగళగిరి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. మంగళవారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో సెప్టిక్ ట్యాంక్ యజమానులు, డ్రైవర్లు, సిబ్బందికి వెంకట్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశములలో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను డంపింగ్ చేయడం వలన వాటి నుండి వచ్చే దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఎక్కడబడితే అక్కడ వ్యర్థాలను విడదల చేయరాదన్నారు. ఈ విషయంపై ఎంటిఎం సి కమిషనర్ అలీమ్ భాష దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ వ్యర్థాలను డంపింగ్ చేసేందుకు ప్రత్యేకంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో మాత్రమే ఆ వ్యర్థాలను వదిలివేయాలని ఎస్ ఐ వెంకట్ వారికి సూచించారు. బహిరంగ ప్రదేశాలలో డంపింగ్ చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై వెంకట హెచ్చరించారు.

క్రీస్తు జననం ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎల్ఎంహెచ్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని నాగులపాడులో ఉన్న లయన్స్ మాంటిస్సోరి (సిబిఎస్ఈ) పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల నిర్వాహకురాలు ముద్దన నగరాజకుమారి అందరికీ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి విద్యార్థినీవిద్యార్థులకు పంచారు. క్రీస్తు జననం గురించి వివరిస్తూ బాలబాలికల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.

కొమ్మారెడ్డి సేవా సమితి వితరణ

చర్మకారులు, కాటికాపరులకు క్రిస్మస్ కానుకలు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్ కొమ్మారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో 20 మంది చర్మకారులు, కాటి కాపరులకు దుస్తులు, కూరగాయలు, స్వీట్లు, నిత్యావసర సరుకులను పోతినేని శ్రీనివాసరావు సోమవారం అందచేశారు. కార్యక్రమంలో కొమ్మారెడ్డి సేవా సమితి అధ్యక్షులు కొమ్మారెడ్డి సుబ్రమణ్యం, కొమ్మారెడ్డి స్వీట్స్ నిర్వాహకులు కొమ్మారెడ్డి శ్రీకాంత్, న్యాయవాది గోవర్ధనరావు, మహ్మద్ ఇబ్రహీం, వెలగపాటి విలియమ్స్ , కోలా శ్రీను, గాజుల క్రాంతి కుమార్, కోట కరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరిలో టిప్పర్ల బజార్ లోని నారాయణ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు క్రిస్మస్ తాత వేషాలతో అందరినీ అలరించారు. ఏసుక్రీస్తు జననం గురించి విద్యార్థులు ప్రదర్శించారు. క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రిన్సిపల్ ప్రసన్నాంజనేయులు వివరించారు. కార్యక్రమంలో ఏజీఎం బీ. రమేష్ రెడ్డి, క్లస్టర్ ప్రిన్సిపల్ సతీష్, హై స్కూల్ కోఆర్డినేటర్ జె. శేఖర్,ఈ చాంప్స్ కోఆర్డినేటర్ బి. మేరీ శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు నివాస ప్రాంతాల్లోనే పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎన్నికలకు ముందు స్థానిక శాసనసభ్యులు నారాలోకేష్ పేదలందరికీ ఇళ్లపట్టాలు మంజూరు చేస్తామని హామీని ఇవ్వడమే కాకుండా తన పాదయాత్రలో శిలాఫలకాన్ని సైతం ఆవిష్కరించారని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం రైల్వే స్థలాలు, కొండ పోరంబోకు స్థలాల్లో నివసించే పేద ప్రజలకు నివాస ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం తాడేపల్లి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 15,16,6,14 తాడేపల్లి సచివాల యంలో అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతు ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్ర మంలో సిపియం నాయకులు కొట్టె కరుణాకరరావు కోటా బాబురావు, దర్శనపు విజయ్ ఫిరోజ్ దేవకుమార్ పాల్గొన్నారు.

రజక అభ్యుదయ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా దావులూరి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎమ్‌టిఎంసి పరిధిలోని ప్రాతూరు గ్రామానికి చెందిన దావులూరు శ్రీనివాస రావును రజక అభ్యుదయ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులుగా గుంటూరులో జరిగిన సమావేశంలో సంఘము రాష్ట్ర నాయకులు ఎన్ను కున్నట్లు అధ్యక్షులు దావులూరు శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన సంఘం జిల్లా అధ్యక్షుడు గా కృషి చేస్తానని,సంఘం అభివృద్ధికి తన వంతుగా పాటు పడి కృషి చేస్తానని చెప్పారు.తనను జిల్లా అధ్యక్షులు గా ఎన్ను కున్న రజక అభ్యుదయ సంఘం రాష్ట్ర వ్యవస్థాపన అధ్యక్షులు వల్లూరు మధుసూదనరావుకు, ఎన్టీఆర్ జిల్లా రజక అభ్యుదయ సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ, సంఘం సీనియర్ నాయకురాలు చాగంటి పాటి బేబీమ్మ, పాపమ్మ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర , సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

27న విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 27 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు మహిళలకు, బాలబాలికలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు తెలిపారు. నడక, తాడులాగుట, మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్, లెమన్ స్పూన్, విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. పెదనందిపాడు, నాగులపాడు, వరగాని గ్రామాలకు చెందిన మహిళలు, ఆ గ్రామాలలోని పాఠశాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన వచ్చన్నారు. పోటీలు ముగిసిన వెంటనే బహుమతులు అందించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ప్రతిభను నిరూపించు కొనవలసిందిగా కోరారు.

రేపు సిపిఐ శత జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

సిపిఐ శత జయంతి ఉత్సవాల పోస్టర్ ను ఆ పార్టీ నాయకులు మంగళవారం రాయపూడిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాడికొండ నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి ముప్పాళ్ళ శివ శంకర్ మాట్లాడుతూ,పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ 99 ఏళ్ళు పూర్తి చేసుకొని 100 వ ఏడాది లోకి అడుగు పెడుతున్న సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఈనెల 26 వ తేదీన తుళ్లూరులో జరిగే శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వర్షం ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

జిఎంసిలో కాల్‌సెంటర్ ఏర్పాటు : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

అల్పపీడన ప్రభావం వలన మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ సూచనల మేరకు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వర్ష ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విభాగాదిపతులను ఆదేశించామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అల్పపీడన ప్రభావం వలన నగర ప్రజలకు ఏ సమస్య ఎదురైనా తక్షణం స్పందించడానికి జిఎంసి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా, నిలిచిన ప్రాంతాల్లో యుద్ద ప్రాతిపదికన బెయిల్ అవుట్ చేసేలా మోటార్లను అందుబాటులో ఉంచుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను, చెట్లకొమ్మలు పడిపోతే వెంటనే తొలగించేలా సామగ్రితో సిద్దంగా ఉండాలని ఏడిహెచ్‌ని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా అంతరాయం ఏర్పడితే త్రాగునీటి సరఫరాలో సమస్య రాకుండా జనరేటర్లను అందుబాటులో ఉంచాలని, అవసరమైన సిబ్బందికి ముందుగానే విధులు కేటాయించాలని ఆదేశించారు. నగర ప్రజలు వర్ష ప్రభావంతో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటే జిఎంసి కాల్‌సెంటర్ 0863-2345103కి కాల్ చేయవచ్చని తెలిపారు.

30న విజ్ఞాన్ ఫార్మసీలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య, తదితరులు

వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో జనవరి 30 నుంచి మూడు రోజుల పాటు అంతర్జాతీయ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన బ్రోచర్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు మాట్లాడుతూ 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్- ఏ ఫ్యూచరిస్టిక్ అప్రోచ్' అనే అంశంపై మూడురోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను 'నెక్స్ట్‌జెన్ ఫార్మా కనెక్ట్-2025' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మొదటిరోజు సదస్సుకు ముఖ్య అతిథిగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ మోంటుకుమార్ ఎం.పటేల్, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్ ప్రసాద్‌రెడ్డి, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎం.వెంకటరమణ, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విల్లియం కారే హాజరవుతారని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమానికి హైదరాబాద్‌లోని బయోఫోర్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, సీఈవో డాక్టర్ జగదీష్‌బాబు రంగిశెట్టి తదితరులు హాజరవుతారని తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కన్నా స్కూల్లో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులతో కన్నా మాష్టారు

స్థానిక ఆర్టీసీ కాలనీలోని కన్నా హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ రంగురంగుల కాగితాలు, బెలూన్లు, క్రిస్మస్ స్టార్స్ తోరణాలతో అలంకరించారు. క్రిస్మస్ తాత వేషధారణలతో చిన్నారులు ప్రదర్శించిన క్రీస్తు జననం నత్య రూపకం విశేషంగా ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా కన్నా విద్యాసంస్థల అధినేత డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ సకల మానవాళి సుఖ సంతోషాలు, శాంతి సమాధానాలతో వెలుగొందాలనే జీసస్ పుట్టినరోజును క్రిస్మస్ పర్వదినంగా జరుపుకుంటారని తెలియజేశారు. కార్యక్రమంలో విశిష్ట అతిథి రాజేశ్వరి దేవి, ప్రిన్సిపాల్ తనుజ స్టాఫ్ ఇంచార్జ్ ఆదిలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీపూజిత స్కూల్లో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక పట్టాభిపురంలోని శ్రీపూజిత స్కూల్లో మంగళవారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులు చక్కని నృత్యాలు, క్రీస్తు జననం గురించి వాటిక, బైబిల్ పఠనం మొదలైనవి ప్రదర్శించారు. ఏసుక్రీస్తు గీతాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆలపించారు. శాంతాక్లాజా రాక, బహుమతుల ప్రదానం, మొదలైన కార్యక్ర మాలు నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి విద్యార్థులకు, తల్లిదండ్రులకు పండుగ శుభాకాంక్షలు తెలి పారు. క్రీస్తు బోధనలను, శాంతి, సహనం, త్యాగం మొదలైన భావాలను విద్యార్థులు చిన్నతనం నుండి అలవర్చు కోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆధునిక హంగులతో శంకర్ విలాస్ బ్రిడ్జి

అధికారులతో కేంద్ర మంత్రి పెమ్మసాని సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆధునిక హంగులతో శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నట్టు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జితో పాటు ఆర్ యు బి ప్రతిపాదనలపై మంగళవారం ఆయన తన కార్యాలయంలో అధికారులతో సమీక్ష చేశారు. ఐకానిక్ బ్రిడ్జ్ తరహాలో ఆధునిక హంగులతో శంకర్ విలాస్ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామన్నారు. సంబంధిత రైల్వే, ఇతర శాఖల నుంచి అనుమతుల కోసం నివేదికలు సిద్ధం చేయాలని సూచనలు చేశారు. శంకర్ విలాస్ వంతెన కింద నుంచి భవిష్యత్ ప్రయోజనాల దష్ట్యా ఆర్ యూ బి నిర్మాణానికి ప్రతిపాదనలపై అధికారులతో పెమ్మసాని చర్చించారు. ఆర్ యు బి కి కావలసిన డిజైన్లు, ప్రతిపాదనలు త్వరితగతిన పూర్తి చేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి ల్యాండ్ అయ్యే ప్రాంతంలో వాహన రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలపై చర్చించారు. సర్వీస్ రోడ్డు ఏర్పాటు, వాహనాల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలు తదితరాలపై అధికారులతో చర్చించారు. మెడికల్ కాలేజీ, రైల్వే స్టేషన్ కు వెళ్లే దారుల్లో ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యతలు చేపట్టాలని కోరారు. వంతెన నిర్మాణానికి ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం ఉన్న నేపథ్యంలో సర్వీస్ రోడ్డుకు నెక్ బాటిల్ వద్ద సమస్యలు పరిష్కరించాలని రైల్వే అధికారులకు ట్రాఫిక్ అధికారుల ప్రతిపాదించారు. నగరంలో ఆర్ అండ్ బి రోడ్లు మినహా జిఎంసి పరిధిలోని మిగతా అన్ని ప్రాంతాల్లోని పాట్ హోల్స్ ను పూర్తి చేసామని వివరించిన మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో రైల్వే, ఆర్ అండ్ బి, కార్పొరేషన్, ట్రాఫిక్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకోవాలి : జెసి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న జేసీ భార్గవ్‌తేజ

జాతీయ వినియోగదారుల దినోత్సవం మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వినియోగదారుల ఫోరం ప్రెసిడెంట్ సునీత, జిల్లా వినియోగదారుల ఫోరం మెంబెర్ విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి మనిషి పుట్టుకతోనే వినియోగదారుడిగా జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరు తాము కొనే వస్తువుగానీ, సేవనుగానీ చిన్నదైనా, పెద్దదైనా ఖచ్చితమైన నాణ్యత కలిగి ఉండేలా చూసుకోవాలని అన్నారు. తమకు ఎలాంటి అన్యాయం, మోసం జరిగిందని గుర్తించినా వెంటనే వినియోగదారుల కమిషన్‌లో కేసు నమోదు చేయాలని, అందుకు అతి తక్కువ రుసుము మాత్రమే వసూలు చేయబడుతుందని తెలిపారు. వినియోగదారుల రక్షణ చట్టం వినియోగదారులకు మరింత శక్తిని ఇస్తుందని, వినియోగదారులు వారికి జరిగిన అన్యాయము, మోసం గురించి చేసే పోరాటానికి ప్రభుత్వం చట్టపరంగా రక్షణ కల్పిస్తుందని చెప్పారు. జిల్లా వినియోగదారుల ఫోరం ప్రెసిడెంట్ సునీత మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త వినియోగదారుల రక్షణ చట్టం- 2019పై అవగాహన పెంచుకుని, మోసపూరిత వ్యాపార విధానాలనుండి తమని తాము రక్షించుకోవాలని అన్నారు. జిల్లా వినియోగదారుల ఫోరం మెంబెర్ విజయలక్ష్మి మాట్లాడారు. అనంతరం తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషలలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు జేసీ చేతులమీదుగా నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమములో జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ లక్ష్మి, జిల్లా తూనికలు కొలతల ఇన్స్పెక్టర్ సునీల్‌రాజు, ఆహార భద్రత శాఖ జిల్లా అధికారి రవీంద్రరెడ్డి, డ్రగ్ కంట్రోలర్ డి.లక్ష్మణ్ ప్రసంగించారు.

నియామక పత్రాలు ఇస్తున్న డిఇఒ

ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు

ప్రజాశక్తి-గుంటూరు : ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో తెలుగు-3, హిందీ-2, ఇంగ్లీషు-2, సోషల్-1, మొత్తం 8 మందికి పదోన్నతులు కల్పించారు. అలాగే మున్సిపాల్టీల్లో ఇంగ్లీషు-1, ఫిజికల్ సైన్స్-1, బయలాజికల్ సైన్స్-2, సోషల్-4, లెక్కలు-2 పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించి పదోన్నతులు ఇచ్చారు. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు కొరత లేకుండా భర్తీ చేయటం జరిగిందన్నారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల అభివృద్ధికి, పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని డిఇఒ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఖుద్దూస్, డిసిఇబి సెక్రెటరీ ఎ.తిరుమలేష్, సీనియర్ హెచ్‌ఎంలు జె.రమేష్‌కుమార్, ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి యండి.ఖాసిం పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థినిని అభినందిస్తున్న డిఇఒ

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో తృతీయ బహుమతి సాధించిన నులకపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని బి.మరియమేఘనను జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినితోపాటు, గైడ్ టీచరుగా వ్యవహరించిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు షేక్.షాహిద్‌అలీని జేసీ భార్గవ్‌తేజ, డిఇఒ రేణుక, డిప్యూటీ డిఇఒ శాంతకుమారి, ఉర్దూ డిఐ ఖాసిం, ఎంఇఒ డి.నాగేశ్వరరావు, హెచ్‌ఎం బి.వనజ కుమారి అభినందించారు.

అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా పై చర్యలు తీసుకోవాలి

పల్నాడు జిల్లా డిఆర్ఒకు కాంగ్రెస్ పార్టీ, సిపిఐ నాయకుల వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డి.ఆర్.ఒ మురళికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పార్లమెంటు సమావేశంలో రాజ్యాంగ బద్ధమైన కేంద్ర మంత్రి పదవి లో ఉండి ప్రపంచ మేధావి, భారత రత్న, నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టరు కార్యాలయంలో డిఆర్ ఓ మురళి కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ మాట్లాడుతూ అమిత్ షా గుజరాత్ రాష్ట్ర హోం శాఖ మంత్రిగా పనిచేసే సమయంలో షావుద్దీన్ అనే వ్యక్తి మర్డర్ కేసులో జైల్ జీవితాన్ని అనుభవించాడన్నారు. మర్డర్ కేసులో జైలు జీవితం అనుభవించిన అమిత్‌షాకు ప్రపంచ వ్యాప్తంగా కొనియాడబడుతున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను అవమాన పరచి మాట్లాడే అర్హత లేదన్నారు. అమిత్‌షా పై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టరు కార్యాలయం లో వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. అమిత్ షా పై చట్టపరమైన చర్యలు తీసుకునేంత వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడతామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు భాషా, కృష్ణ, ప్రసాద్, రవి కిషోర్, ఖాజా, పూర్ణచంద్రరావు, ప్రేమ్ కుమార్, సిపిఐ నాయకులు వైదన వెంకట్, డి బి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ పాల్గొన్నారు.